REGD. NO. A. 18

ఒక ప్రతి 0-20 న. పై

శుక్రవారం 11-8-61

జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 32




"కాంగ్రెస్ టిక్కెట్లకొరకు రద్దీ ఎక్కువగావున్నది"

—వార్త

# పార్లమెంటు సీటుకు శ్రీ గోపాలరెడ్డి దరఖాస్తు

# 16 స్థానాలకు 28 మంది దరఖాస్తుదారులు, 33 అప్లికేషన్లు

★

## ఏ.సి.తో పెళ్లకూరు మంతనాలు

★

## పోటీకి శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి నిర్ణయం: కమ్యూనిస్టులతో సర్దుబాటుకు ఆలోచన?

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘానికి కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి దరఖాస్తులు చేరుటకు 7 తేది ఆఖరురోజు. కాంగ్రెస్ టిక్కెట్టు కోరేవారు, వారిని బలపరచేవారు అందరూ హైదరాబాదు చేరిపోయి, ముడుపులు చెల్లించి, స్వయంగా గాంధీభవన్ సందర్శించి, వ్యవహారాలతో అప్లికేషన్లు దాఖలు చేసుకున్నారు. నెల్లూరు జిల్లాలోని ఎన్నికల పెళ్లికొడుకులు, వారితో పోయిన తోడి పెండ్లికొడుకులు, పెళ్లిపెద్దల సంఖ్యకూడా చాల ఎక్కువగానే వుండినది. గాంధీభవన్‌లోని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయమేగాదు, హిమయత్ నగరంలోని ఏ.సి. నివాసము, ఎం. ఎల్. ఏ. క్వార్టర్సుకూడా చాల సందడిగా, జనసాంద్రంగా, నిర్విరామంగా వుండినవి.

జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థుల దరఖాస్తులకు సంబంధించి భారమంతా శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారొక్కరే వహించినట్లున్నారు. ఈ విషయంలో శ్రీ గోపాలరెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డిగారలతో ఏ. సి. సంప్రతించడంగాని, వారు ఏ. సి. తో మాట్లాడడంగాని జరిగినట్లులేదని, వారు కలుసుకున్నట్లు కూడాలేదని, యీ దరఖాస్తుల యజ్ఞానికి పోయి వచ్చిన ఒక పాత కాంగ్రెస్‌వాది చెప్తున్నాడు. దరఖాస్తుల సమయంలో గాక పోయినా, అభ్యర్థుల నిర్ణయ సందర్భంలోనైనా కాంగ్రెస్‌లోని పెద్దలు నిష్కపటంగా సమైక్యంగా వ్యవహరించలేకపోతే, చాల క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందని, జిల్లాలోని వాతావరణాన్నిబట్టి, హెచ్చరించక తప్పడంలేదు.

ఈ విషయంలో శ్రీ గోపాలరెడ్డిగారు యిదివరకటివలె ఉదాసీనుడుగా వుండుటకు వీలులేదు. తాను ప్రత్యక్షంగా ఎన్నికలలో దిగనక్కరలేదు. పోటీనిగూర్చి కట్టించుకోక పోయినా జరిగిపోయింది. స్థానిక వివాదాలలో, స్థానిక సంస్థల ఎన్నికల విషయాలలో ప్రకటించకపోయినా ప్రకటించినవారలేరు. కాని యిక్కడు తాను పార్లమెంటుకు పోటీ చేయ నిర్ణయించుకొని, అందులో క్లిష్టమైన నియోజకవర్గాన్ని ఎన్నుకొని, ఆ నియోజకవర్గంలోని శాసనసభ స్థానాలఅభ్యర్థుల విషయంలో శ్రద్ధ వహించకపోతే నష్టానికి

### *** నెల్లూరు ఎలక్షన్ ముచ్చట్లు ***

గురి కావలసివస్తుంది. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారితో సంబంధం లేకుండా లోక్యం కల్పించుకోమనడం మావుద్దేశ్యంకాదు. కాని తన నియోజకవర్గంలోని అభ్యర్థుల మంచిచెడ్డల పట్ల, వారినిర్ణయంపట్ల తానుకూడా కొంత ఆసక్తి ప్రదర్శించడం అవసరమని మా అభిప్రాయం.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఎవ్వరితో సంబంధం లేకుండా, ఎవ్వరితో సలహా పడకుండా, ఎవ్వరితో సంప్రతించకుండ, ఎవ్వరి సహకారం తీసుకోకుండ యీ బాధ్యత, భారంఅంతా నెత్తిన వేసుకోవడం అభిలషణీయమా? ప్రయోజనకరమా? అనేది వారు ఆలోచించవలసిన విషయం. రాష్ట్రరాజకీయాలలో వారిని అనుసరించే ఏర్పాటుతో, జిల్లాలో కాంగ్రెస్‌వాదు లందరూ సమైక్యమై, ప్రతిపక్షాల సవాలును ఎదుర్కొనగలిగితే కాంగ్రెస్‌కు విజయమూ, తమకు ప్రతిష్ఠ చేకూరుతవి. ఈ ప్రాతిపదికపై యిరువర్గాలవారు ఎందుకు సన్నిహితులు కాకూడదు? ఈ కృషికి శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారిలాంటి పెద్దలు పూనుకోవడం; ఇరుపక్షాలవారు దానికి సహకరించి సన్నిహితులు కావడం వ్యక్తిగతంగా జిల్లా నాయకులకు, సమష్టిగా కాంగ్రెస్‌కు క్షేమకరం, మా బోంట్ల యిటువంటి ఆలోచనలన్నిటినీ పరిశీలించి పరిస్థితులను అనుకూలంగా మార్చగలరని ఆశిస్తున్నాము!



### 33 దరఖాస్తులు

జిల్లాలో కందుకూరు, కనిగిరి, పొదిలితప్ప, తక్కిన 14 శాసనసభ నియోజకవర్గాలకు 30; రెండు పార్లమెంటుస్థానాలకు 3 దరఖాస్తులు చేయబడినవి. దరఖాస్తులు 33 అయినా, దరఖాస్తుదారులు మాత్రం 28 మందే. అంటే సరాసరి నియోజకవర్గానికి రెండు దరఖాస్తులైనవన్నమాట. ఇతరజిల్లాలతోగాని లేక రాష్ట్రం మొత్తంమీద గానిచూస్తే, అభ్యర్థుల రద్దీ నెల్లూరుజిల్లాలోనే తక్కువగా కనబడుతుంది.

వీటిలో కోవూరు, నందిపాడు, కొండపి, దర్శి శాసనసభ నియోజకవర్గాలకు ఒక్కొక్కరుమాత్రమే దరఖాస్తుచేశారు.

పార్లమెంటుకు సంబంధించి జనరల్ స్థానానికి ఒకరు, రిజర్వుడుస్థానానికి యిద్దరు చేశారు.

### పార్లమెంటు

కావలి పార్లమెంటు స్థానానికి కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు తమ జన్మదినమైన ఆగస్టు 5 తేది దరఖాస్తు చేశారు.

నెల్లూరు రిజర్వుడు స్థానానికి పాత సభ్యుడు శ్రీ బి. అంజనప్ప, క్రొత్తకాంగ్రెస్ వాది శ్రీ మంగళగిరి నానాదాసుగారలు దరఖాస్తులు చేశారు.

మార్కాపురం పార్లమెంటు స్థానానికి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి, శ్రీ పానకొమ్మ రామకోండారెడ్డిగారలు దరఖాస్తులు చేశారు.

### శాసనసభ

శాసనసభ వివిధనియోజకవర్గాలకు యీ క్రిందివారు దరఖాస్తులు చేశారు.

సూళ్లూరుపేట:– రేబాల దశరథరామరెడ్డి, తనుపులేటి సిద్దయ్యనాయుడు, తేకూ

—కొరవ 7-వ పేజీలో.

... నిర్మల ...

కాఫీపొడి - కాఫీగింజలు

| | | |
|---|---|---|
| స్పెషల్ కాఫీపొడి | 400 గ్రామ్సు | రూ. 3—25 |
| ప్లాంటేషన్ కాఫీపొడి "A" | 400 గ్రామ్సు | 3—00 |
| హోటలు కాఫీపొడి | 400 గ్రామ్సు | 2—75 |

ప్యాకింగు : 400; 200; 100; 50 గ్రాముల్లో దొరకును.

| | | |
|---|---|---|
| నీలగిరి గుండు కాఫీగింజలు | 1 కిలో | రూ. 5—40 |
| " "A" బద్ద " | 1 కిలో | 5—10 |
| రోబస్టా గుండు కాఫీగింజలు | 1 కిలో | 3—90 |

పై ధరలపైన సేల్సుటాక్సులేదు - వ్యాపారస్తులకు మంచికమీషన్.

గ్రామ్సు : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఆంధ్ర శాసన సభ

ఆంధ్ర శాసనసభ సమావేశాలు సాఫీగానే సాగిపోతున్నవి. ఈ వర్షాకాలపు సమావేశం యీ నెల 12 వ తేదీ వరకు జరుగుతుందని తెలుస్తున్నది. ఈవారం ముఖ్యంగా ఆంధ్రశాసనసభలోని ప్రధాన చర్చనీయాంశాలు, ... అనధికారబిల్లులు మాత్రమే. గత ఆదివారం జరిగిన శాసనసభ కాంగ్రెసు పక్ష సమావేశమూ, ముఖ్యంగా రాయలసీమ శాసనసభ్యుల ప్రత్యేక సమావేశము రాజధానిలోని రాజకీయవర్గాలను విశేషంగా ఆకర్షించాయి.

## అధికార బిల్లులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ గతవారం ఆరు బిల్లులను ఆమోదించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులు : (1) జిల్లా కలెక్టర్ల అధికారాల బదలాయింపు బిల్లు, (2) పశువుల అక్రమ ప్రవేశపు (సవరణ బిల్లు), (3) అధిక వడ్డీల నిబంధనల (విస్తరణ) బిల్లు, (4) అధిక వడ్డీలపై ఋణాల సవరణబిల్లు, (5) హైదరాబాద్ వడ్డీవ్యాపారస్తుల రిజిస్ట్రేషన్, లైసెన్సుల చెల్లుబడిబిల్లు, (6) తెలంగాణా కౌలుదార్ల రక్షితబిల్లు. ఇందులో కలెక్టర్ల అధికారాల బదలాయింపు బిల్లు, పశువుల అక్రమ ప్రవేశ (సవరణ) బిల్లు, పాత నేరస్థుల శిక్షణబిల్లు- యీమూడు బిల్లులపైననే సభలో సుదీర్ఘమైన చర్చలు జరిగాయి. ద్రవ్యసంబంధమైన బిల్లు అవునా కాదా అనే మీమాంసపై భూమిశిస్తు, స్థానిక సెస్సుల బిల్లు వాయిదాపడింది.

జిల్లా కలెక్టర్ల అధికారాలను కొన్నింటిని, జాయింటు కలెక్టరుకు, లేక డిప్యూటీ కలెక్టర్ల హోదాకు తక్కువకాని రెవెన్యూ ఉద్యోగులకు అవసరాన్నిబట్టి బదలాయింపు చెయ్యడానికి కలెక్టర్ల అధికారాల బదలాయింపు బిల్లు ప్రభుత్వానికి అధికారమిస్తున్నది. ప్రజాభివృద్ధి కార్యక్రమాల భారంవల్ల పెరిగిన బాధ్యతలను నిర్వహించడానికి, కలెక్టరు నిత్యనైమిత్తిక కార్యభారం తగ్గవలసిన అవసరందృష్ట్యా యీబిల్లు ముఖ్యమైనదే.

పశువుల అక్రమప్రవేశానికి సంబంధించిన బిల్లు, వ్యవసాయోత్పత్తుల ఆవరణంలో తిరుగుతూ, నష్టం కలిగించే పశువులను కట్టుకొని బందెలదొడ్డిలో పెట్టడానికి అధికారం కల్పిస్తున్నది. ఈ బిల్లు చర్చసందర్భంలో ఒక సభ్యుడు బిల్లును సరిగా చదువకుండా, సవరణ ప్రయోజనాన్ని గ్రహించకుండా, పట్టణాలలోకి పశువులను నిషేధించడంవల్ల యిబ్బందులువస్తాయని ప్రసంగించడం హాస్యాస్పదంగా వుండినది.

అధిక వడ్డీల నిబంధనల బిల్లు ప్రస్తుతం ఆంధ్రలో దీనికి సంబంధించి అమలులోవున్న చట్టాన్ని తెలంగాణా ప్రాంతానికి విస్తరింపచెయ్యడానికి ఉద్దేశింపబడింది. ఈ బిల్లు, నగదురూపంలో గాని వస్తురూపంలో గాని అధిక వడ్డీల ఋణాలకు సంబంధించిన కొన్ని కేసుల పరిష్కారం విషయంలో కోర్టులకు అదనపు అధికారాలను సంక్రమింపజెయ్యడానికి సంకల్పించబడింది.

వడ్డీవ్యాపారస్తుల, రిజిస్ట్రేషన్, లైసెన్సుల (చెల్లుబడి) బిల్లు ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలోని మరాట్వాడా ప్రాంతాలలోని వడ్డీవ్యాపారస్తులకివ్వబడిన లైసెన్సులను సక్రమంచెయ్యడానికి వుద్దేశించబడింది.

పాత నేరస్థులబిల్లు, లోగడ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బిల్లు నమూనాలో, పాత నేరస్థుల విషయంలో గైకొనవలసిన చర్యలు వారి శిక్షణకు సంబంధించి, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం వున్న విభిన్న చట్టాలను సంఘటితపరచడానికి ఉద్దేశించబడింది. దీనిని సెలక్టుకమిటీ పరిశీలనకు పంపాలని శ్రీ వావిలాల ప్రవేశపెట్టిన సవరణ తీర్మానాన్ని శాసనసభ త్రోసిపుచ్చింది.

తెలంగాణా రక్షిత కౌలుదార్లచట్టంపై హైకోర్టుయిచ్చిన తీర్పు కారణంగా గవర్నర్ జారీచేసిన ఆర్డినెన్సును, శాసనంగావించుటకు యీ బిల్లు సంకల్పించబడింది.

## అనధికారబిల్లులు

శాసనసభలో అనధికార కార్యక్రమం చర్చలలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టిన 'ఆంధ్రప్రదేశ్ అధికారభాషా బిల్లు'కు అగ్రస్థానం లభించింది. తెలుగును విద్యాలయాలలో బోధనాభాషగా, కోర్టు భాషగా, పరిపాలనాభాషగా ప్రవేశపెట్టాలని యీబిల్లు సూచిస్తున్నది. తెలుగు తెలియనికొందరుఅధికారులుండడం, సరైన తెలుగు టైప్‌రైటర్ లేకపోవడం, పదకోశంలోపం, జిల్లా మాన్యువల్లు సిద్ధం కాకపోవడంవల్ల వెంటనే తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టలేకపోయామనిచెప్తూ, సరైన సమయం రాగానే అధికారభాషగా తెలుగును అమలు

—కొరవ 10-వ పేజీలో.



★ పై చిత్రం: వాకాడుహాస్టలు భవనానికి ప్రవేశోత్సవం జరుపుతున్న కేంద్రమంత్రి డాక్టరు శ్రీ గోపాలరెడ్డి. వారికిఎడమవైపు వున్నవారు హాస్టలు నిర్వాహకుడు శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి.



★ ప్రక్కచిత్రం: కొత్తపాళెం శ్రీ కాళిదాస వసతిగృహ ప్రారంభోత్సవం సందర్భంలో శ్రీ గోపాలరెడ్డిగారికి స్వాగతమిస్తున్న సంస్కృతోన్నత పాఠశాలదాత శ్రీ పెనుబోలు రామశేషారెడ్డి. శ్రీయుతులు రేబాల లక్ష్మీనరసారెడ్డి, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారలనుగూడా వేదికమీద చూడవచ్చు.

# పల్లెలు

## పొట్లపూడి రోడ్డు, వీధులు

పొట్లపూడి గ్రామంలోని రోడ్లు అధోగతిలో వున్నవి. నాలుగు సంవత్సరాల క్రితం ఆర్భాటంగా ఐదుఫర్లాంగులదూరం వేయబడిన కాలువరోడ్డు ప్రభుత్వ రికార్డులో తెల్లవారిపోయింది. ఒక్కొక్క దెబ్బకుండా వుండవలసిన మదగజంవంటి కొత్తపాళెం బస్సులోకూడా ప్రయాణీకులు అటలకుతలమై పోతున్నారు. సమితి, హైవేసు కాళ్ళ దీనిని గమనించాలని కోరుతున్నాము.

గ్రామంలో సమితి సహాయంతో రోడ్లు నిర్మించారు. ఏమిలాభం? బస్టాండుముందు మోకాటిలోతు బురద; పేడ, చెత్త చీకి దుర్గంధం. గ్రామంలో అడుగు పెట్టింది మొదలు బస్టాండువరకు, అచ్చటినుండి గ్రామంలో వున్న కొత్తపాళెంరోడ్డు అదేస్థితిలో వున్నది. అడుగుపెట్టే వీలులేదు. ఎంత అనారోగ్యమో ఆలోచించండి. ఆ కొత్తరోడ్డున నీరుపోయే వసతిలేదు. వర్షాకాలం మోకాటిలోతు నీటిలో కాపురాలు చేయవలసిన దుర్గతి. ఈ బాధ పంచాయతీకి తెలుసు; సమితి అధికారులకు తెలుసు. కాని యెవ్వరూ సౌకర్యం కల్పించుటకు పూనుకోవడంలేదు. బి. డి. ఓ. గారు ఆరోడ్డును ఒక్కసారి తనిఖీచేసి, వర్షాలు ప్రారంభమయ్యేలోగా తగినఏర్పాటు చేయడం అవసరం. ఆరోగ్యశాఖవారుకూడా ఒక్కసారి యీ పరిస్థితిన్ని చూస్తే బాగుంటుంది.

—గ్రామస్థుడు.

## కట్టుగుడిపాళెం పంచాయతీ

ఎంతోకాలంనుండి సర్వేపల్లి పంచాయతీలో వుంటూ, ఏ ఒక్క అభివృద్ధికార్యానికి నోచుకోని మా గ్రామానికి ప్రత్యేకంగా పంచాయతీ ఏర్పడి; ఆ పంచాయతీ ఎన్నికలలో మేనమామ-బొడ్డ కక్షాలమధ్య హోరాహోరీ పోరాటంజరిగి, కడకు మేనమామవారి

— కొరవ 11-వ పేజీలో

రేడియో యుగములో—వింత !

**Sanyo Transister Radio**

సాన్యో ట్రాన్‌సిస్టరు రేడియో

కరెంటు అవసరంలేదు - రూ. 40/- లు ఇచ్చి బేటరీకొనఅవసరంలేదు.
6 బాటరీలైటు బాటరీలు వేసిన - 600 గంటలు పనిచేయును.
అరు బ్యాటరీల వెల రూ. 2–50 న. పై. మాత్రమే.

**** టేబిలు మాడల్ క్రయం రూ. **465/-** లు ****

**** పోర్టబులు మాడల్ రూ. **450/-** లు ****

సంబీస్ రేడియో మార్టు

ట్రంకురోడ్డు—నెల్లూరు

మావద్ద అడిరాజ కంపెని సీలు బీరువాలు - సోఫాలు - కుర్చీలు దొరకును.

